


మనం
వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం
బుధవారం, అక్టోబర్ 11, 2023
పేజీలు :

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని

# రాజకీయ పార్టీలు పాటించాలి

### జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

**వరంగల్, అక్టోబర్ 10, మనం న్యూస్ :** ఎన్నికల ప్రవర్తన నియమావళిని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కాలెక్టరేట్ సమావేశ మందిరంలో డిసిపి రవీందర్ తో కలసి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా, ఎన్నికల నియమావళి పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 4 వ తేదీన ఓటరు తుది జాబితాను ప్రచురించడం జరిగిందన్నారు. జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాలలో మొత్తం 7 లక్షల 33 వేల 454 మంది ఓటర్లు, 590 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, ఓటరు జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఫారం 7 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎన్నికల నియమావళిని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఉల్లంఘనకు పాల్పడరాదని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి లో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీలు తమ ప్రచార వివరాలను తెలియజేయాలని తెలిపారు.

ఎన్నికల నియమావళి ప్రకారం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎన్నికలకు సంబంధించిన ఉల్లంఘనలు, సందేహాలు ఉంటే సంప్రదించాలని అన్నారు. కంట్రోల్ రూమ్ వివరాలను మీడియా ద్వారా ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేయడం జరుగుతున్నదని అన్నారు. ప్రభుత్వ ఆస్తులపై ఎలాంటి ప్రచార సంబంధిత అంశాలు ఉండరాదని తెలిపారు. ఓటరు జాబితాలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందించడం జరుగుతుందని, ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికలకు సంబంధించి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టే ముందు సంబంధిత ఎన్నికల అధికారుల అనుమతులు తప్పనిసరిగా పొందాలని తెలిపారు.

అసంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి కి 40 లక్షల రూపాయల వరకు ఖర్చు పరిమితి ఉందని, ఖర్చుచేసే ప్రతి పైసా ప్రత్యేక బ్యాంక్ అకౌంట్ తీసి అందులోనుండే ఖర్చు చేయాలని అన్నారు. ఎన్నికల ఖర్చుల పుస్తకాన్ని నిర్వహించాలని తెలిపారు. రిజిస్టర్లో బ్యాంకు ఖాతాల ద్వారా జరిగిన జమ లు, ఉపసంహరణలు, నగదు లావాదేవీలు ఖర్చుల రసీదు ల వివరాలు పూర్తిగా నమోదు చేయాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోని సహాయ ఎన్నికల పరిశీలకులు షాడో రిజిస్టర్లో నమోదు చేస్తున్న లెక్కలతో సరి చూసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచార అనుమతుల కొరకు కలెక్టరేట్ లో నెలకొల్పిన సువిధ సెల్ కు లిఖితపూర్వకంగా కనీసం 48 గంటల ముందు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అన్ని అనుమతులు సువిధ ద్వారానే జరుగుతాయని అన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించినట్లు సమాచారం ఉంటే ఫోటోలు, వీడియోలను ఈసిఐ కల్పించిన సి విజిల్ ద్వారా ఫిర్యాదు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రసార ప్రకటనలను జిల్లాస్థాయిలో ఏర్పాటుచేసిన మీడియా సెంటర్లో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నుండి ముందస్తు ధ్రువీకరణ పొందాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిపి రవీందర్, జిల్లా కో ఆపరేటివ్ అధికారి సంజీవ్ రెడ్డి, ఆర్డీఓ వాసు చంద్ర, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.





# ఎన్నికల ప్రవర్తన నియామావళిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి






**-కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి ప్రావీణ్య**

**వరంగల్, అక్టోబర్ 10, మనం ప్రతినిధి :** ఎన్నికల ప్రవర్తన నియామావళిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం వరంగల్ డిఆర్‌డిఓ కార్యాలయంలో ఎన్నికల్లో విధులు నిర్వర్తించే నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్సు టీము, వీడియో సర్వైలెన్సు టీము, వీడియో వ్యూయింగ్ టీము, నోడల్ అధికారులు, తహసిల్దార్లు, ఎంసిసి ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం లకు ఏర్పాటుచేసిన శిక్షణ తరగతులకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరై విధులు పక్కాగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని అన్నారు. ఎన్నికల విధులు పట్ల సిబ్బంది సమగ్ర, స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున పటిష్ట పర్యవేక్షణ జరగాలని చెప్పారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి 1950, సి విజిల్ యాప్కు వచ్చిన పిర్యాదుల దరఖాస్తులు తక్షణ విచారణ నిర్వహించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని చెప్పారు.నియోజకవర్గ స్థాయిలో సిబ్బందికి ఎన్నికల విధులు నిర్వహణ పట్ల సమగ్ర అవగాహనకు నిరంతర సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. కమ్యూనికేషన్, ట్రాన్స్‌పోర్టు ప్రణాళిక తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పొలిటికల్ పార్టీలకు ర్యాలీలు, ఈవెంట్స్ రిటర్నింగ్ అధికారులు నిబంధనల మేరకు అనుమతి మంజూరు చేయాలన్నారు. ప్రతిరోజు ఎఫ్ ఎస్‌టి, వివిఎస్‌టి వీడియో సర్వైలెన్స్ బృందం క్షేత్ర స్థాయిలో రికార్డ్ చేయాలన్నారు. చెక్ పోస్ట్ లపై అనునిత్యం నిఘా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా రూటు మ్యాపులు తయారు చేయాలని చెప్పారు. ఎన్నికల నిర్వహణలో సెక్టోరియల్ అధికారుల విధులు చాలా ప్రధానమైనవని, అత్యంత అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సమస్యాత్మక ప్రాంతాలను మ్యాపింగ్ చేయాలని చెప్పారు. జిల్లాలోని 791 పోలింగ్ కేంద్రాల్లో మంచినీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపులు, వీల్చైర్లు వంటి మౌలిక సదుపాయాలు ఉండాలని చెప్పారు. మండలస్థాయిలో యంపిడిఓలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పర్యవేక్షణ చేయాలని చెప్పారు. తాను పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తానని ఏర్పాట్లులో లోటుపాట్లు లేకుండా సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. ఎన్నికల విధులు నిర్వహణ పట్ల నిబద్ధత, అంకితభావం ఉండాలని, ఎలాంటి పొరపాట్లు జరిగినా ఎన్నికల సంఘ నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. విధులు కేటాయించిన సిబ్బందికి ఎలాంటి మినహాయింపులు లేవని, ప్రతి ఒక్కరూ ఎన్నికల విధుల్లో భాగస్వాములు కావాలని చెప్పారు. రాష్ట్ర, జిల్లా సరిహద్దుల వద్ద ఏర్పాటు చేసిన చెకో పోస్టుల్లో పటిష్ట పర్యవేక్షణ ఉండాలని చెప్పారు.ఎన్నికలు నిర్వహణలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని చెప్పారు.వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి రిజ్వానా భాషా షేక్, వర్ధన్నపేట రిటర్నింగ్ అధికారి అశ్వని తానాజీ వాకాడే, నర్సంపేట రిటర్నింగ్ అధికారి కృష్ణవేణి, జిల్లా ఎన్నికల ట్రైనింగ్ నోడల్ ఆఫీసర్ ఎం బాలకృష్ణ, ఎలక్షన్ ఎక్స్పెండిచర్ నోడల్ ఆఫీసర్ సంజీవరెడ్డి, ట్రైనర్ ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ

# అధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలి

**-కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాజుపేట ను మండలంగా ప్రకటిస్తాం**

**-ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క**



**ములుగు, అక్టోబర్ 10, మనం ప్రతినిధి :** మంగపేట మండల రాజుపేట గ్రామంలో మండల సీనియర్ నాయకులు తుమ్మల ముఖర్జీ ఇంటి వద్ద గ్రామ పార్టీ అధ్యక్షులు పొట్రూ సమ్మయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశనికి ముఖ్య అతిధిగా హాజరైన ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ ఎలక్షన్స్ లో ముందే ప్రత్యక్షమవుతున్న అధికార పార్టీ నాయకులు సీతక్కని ఓడించడమే ధ్యేయంగా అంటూ డబ్బుల సంచులతో వస్తున్నారు నన్ను ఓడించడానికి కారణమేంటి ప్రతిక్షణం ప్రజల మధ్యలో ఉంటున్న నేను నియోజకవర్గ ప్రజల కోసం ప్రతిక్షణం ప్రజల పక్షాన ప్రశ్నించినందుకా, అన్ని సందర్భాలలో ప్రజల కష్టాలను పాలుపంచుకున్నందుకా, నియోజకవర్గ ప్రజల పక్షాన గిరిజన యూనివర్సిటీ కావాలని అడిగింది నేనే, 2014 నుండి ప్రతి అసెంబ్లీ సమావేశాల్లో మల్లంపల్లి మండలం చేయాలని, ఏటూరు నాగరాణి రెవిన్యూ డివిజన్ చేయాలని, రాజుపేట అని కూడా మండలంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది, నియోజకవర్గమే కుటుంబం అని నియోజకవర్గ ప్రజలే నా కుటుంబ సభ్యులని ప్రతి ఇంటి ఆడబిడ్డల కష్టసుఖాల్లో తోడవుతనని, అలాగే హైదరాబాదులోని తుక్కుగూడలో జరిగిన భారీ బహిరంగ సభలో తెలంగాణ తల్లి శ్రీమతి సోనియమ్మ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ హామీలను అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే కచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని మాట తప్ప అలవాటు మడిమతిప్పే అలవాటు కాంగ్రెస్ పార్టీకి లేదని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు పూజారి సురేందర్ బాబు, హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్‌టిఐ జిల్లా చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి ఇస్సార్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా సెక్రటరీ తూడి భగవాన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి గౌస్ పాషా, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాటబోయిన నరసింహారావు, కార్యదర్శి పయ్యావుల బాబురావు, బ్లాక్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వసంత శ్రీనివాస్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి తుమ్మూరి రాంరెడ్డి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సాంబశివరావు, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, సింగిల్ విండో డైరెక్టర్ గంట సునీత రామారావు, మండల సీనియర్ నాయకులు అనువుల రాగవరెడ్డి, బోనుగు హనుమంతురావు, తీగల మల్లారెడ్డి, కర్రి చిన్న పుల్లయ్య, గంగెర్ల రాజరత్నం, కర్రీ శ్రీను, గంగేర్ల నాగరాజు, కర్రీ వెంకటేష్, జుపూడి సుబ్బారావ్, కాపుల నాగరాజు, ఆముదలపల్లి పసి, ఎండి సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్దేశించిన ప్రతి పథకాన్ని పూర్తి చెయ్యాలి

**-డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ**



**చెన్నారావుపేట, అక్టోబర్ 10, మనం న్యూస్ :** వైద్య ఆరోగ్య శాఖలో ఆరోగ్య శాఖ మంత్రి నిర్దేశించిన ప్రతి పనిని సకాలంలో పూర్తి చెయ్యాలని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ అన్నారు. మంగళవారం ప్రాథమిక అరోగ్య కేంద్రంలో అరోగ్య మహిళ డే కార్యక్రమాన్ని ఆయన సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖలో మొదలు పెట్టిన అన్ని కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎక్కువగా ఉన్నందున ప్రజలకు ఎప్పటికప్పుడు ఆరోగ్య జాగ్రత్తలు చెప్పాలని, జ్వరం వస్తే వెంటనే ప్రాథమిక అరోగ్య కేంద్రంలోని వైద్యులను సంప్రదించాలని తెలిపారు. గ్రామాలలో ఫీవర్ సర్వే చేపట్టాలని వైద్యాధికారికి సూచించారు. ముఖ్యంగా గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రపంచ మానసిక అరోగ్య దినోత్సవం సందర్భంగా గ్రామాలలో మానసిక సమస్యలతో బాధ పడుతున్న బాధితులకు టోల్ ఫ్రీ నంబర్ 14416 కి కాల్ చేసి వారి సమస్యలను దూరం చేసుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రకాశ్, వైద్యాధికారి సరోజ, సిహెచ్ఓ వెంకటేశ్వరరావు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది



**చిల్పూర్, అక్టోబర్ 10, మనం న్యూస్:** భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని సాంస్కృతిక సారధి కళాకారులు పిలుపునిచ్చారు. మండలంలోని వెంకటాద్రి పేట గ్రామంలో ఓటు హక్కు అవగాహన కార్యక్రమాన్ని తెలంగాణ సాంస్కృతిక కళాకారుల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. జనగామ జిల్లా కలెక్టర్, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశానుసారం ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాకారులు తెలిపారు. వెంకటాద్రి పేట గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఓటు హక్కు పై ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ఆట, పాట, మాటలతో కళాకారులు కళారూపాన్ని ప్రదర్శించారు. ఓటు ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటును సద్వినియోగం చేసుకోవాలని, ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటూ, నియోజకవర్గాన్ని అభివృద్ధి పదములో నడిపించే నాయకున్ని ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రజలకు ఉందని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పినమల్ల సాంబయ్య, గడిపే బాలయ్య, తిప్పర్తి శ్రీనివాసులు, బొమ్మెర రవి, భావనలపల్లి చిరంజీవి, ముక్కెర సంపత్ కుమార్, గ్రామ కారోబార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగా కలసిన డాక్టర్లు



**వరంగల్, అక్టోబర్ 10, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లు మంగళవారం 'ఓ' సిటీలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.

# మాకు అన్నం పెట్టిన మా భూమిని మాకు ఇప్పించండి





- **గతంలో భూమి తనకు ఇవ్వాలని అడిగిన స్థానిక నేత**
- **దక్కక పోగా పక్క గ్రామ సర్పంచ్ తో కలిసి పన్నాగం**
- **కొనసాగిస్తున్న అక్రమ బిల్డింగ్ నిర్మాణం**
- **న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామన్న బాధితులు**

**పర్వతగిరి, అక్టోబర్ 10, మనం న్యూస్:** వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం అన్నారం గ్రామ శివారు చెరువు మత్తడి క్రింద సర్వే నెంబర్, 109/ఎ2 లో గల ఒక్క ఎకరం భూమిని అన్నారం షరీఫ్ గ్రామ ముదిరాజ్ కులానికి చెందిన రంపే పుల్లయ్య కు పట్టా నెంబర్ 133 ద్వారా 1995 లో పట్టా దార్ పాసుపుస్తకం ఇవ్వడం జరిగింది, అప్పటి నుండి ఆ భూమిని తన ముగ్గురు కుమారులు రంపే యాక నర్సయ్య, కొమ్మాలు, సోములు తో కలిసి వ్యవసాయం చేసుకుంటూ జీవనభృతి పొందుతున్నారు, గత కొద్ది సంవత్సరాల క్రితం పట్టాదారు రంపే పుల్లయ్య మరణించగా, కొడుకు సోములు తన వాటా భూమిని వారసత్వంగా 109/ఎ2 గా 13 గుంటలు పట్టా నెంబర్ 465, తో పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయడం జరిగింది. ఆ సమయంలోనే పెద్ద తండా, అన్నారం షరీఫ్ కు చెందింన అధికార పార్టీ నాయకుల కన్ను ఆ భూమి మీద పడి అమ్మమని పట్టాదారున్నీ అడగగా అమ్మనని చెప్పడం జరిగింది. ఎలాగైనా భూమి దక్కించుకోవలనుకున్న సదరు నాయకులు వాళ్ళ అధికారాన్ని అడ్డుపెట్టుకుని మండల స్థాయి రెవెన్యూ అధికారులను మేనేజ్ చేసి ధరణి లో నమోదు కాకుండా, కొత్త పట్టాదారు పాస్ పుస్తకం రాకుండా చేసి పట్టాదారులను బెదిరిస్తున్నారని, ఆ భూమిలో పెద్ద తండా, అన్నారం షరీఫ్ కు చెందిన నాయకులకు కొంత భూమి ఇస్తే భూమి పట్టా చేయిస్తామని లేకుంటే పట్టకానివ్వమని బెదిరింపులకు గురి చేస్తున్నారని బాధితులు వాపోయారు. బాధితులు న్యాయం కోసం హైకోర్టు కు వెళ్లగా నాలుగు వారాలలో వారి భూమిని వారికి చూపించి హద్దులు వేయాలని ఆర్డర్ ఇవ్వగా అప్పటి తహశీల్దార్, అధికార పార్టీ నాయకుల కొమ్ము కాస్తూ కాలయాపన చేసి ఆ భూమి బాధితులది కాదని వెల్లగొట్టడం జరిగింది. బాధితులు, అధికారులకు అక్రమంగా తమ భూమిని ఆక్రమించి బిల్డింగు నిర్మిస్తున్నారని భూ బాధితులు మంగళవారం ధర్నాకు దిగారు. తమ భూములు తమకే ఇప్పించాలని తమకు న్యాయం జరిగేవరకు పోరాటం కొనసాగిస్తామని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పేటలో విజయకేతనం ఎగరవేసేది ఎవరో







**నర్సంపేట, అక్టోబర్ 10, మనం న్యూస్ :** తెలంగాణలో ఎన్నికల నగారా మోగింది నర్సంపేట ఏ పార్టీలలో ఏ నాయకుడికి ప్రజలు పట్టంకట్టునో ప్రశ్నార్థకంగా మారింది. ప్రస్తుత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి మీద గెలుపొందినాడు. మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఇండిపెండెంట్ గా పోటీ చేసి పెద్ది సుదర్శన్ రెడ్డి పై ఒకసారి గెలుపొందినాడు. గత ఎన్నికలలో కాంగ్రెస్ నుండి పోటీ చేసి టిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి పై ఓటమిని చవిచూశాడు. బిజెపి నుండి నర్సంపేటకు రేవూరి ప్రకాష్ రెడ్డి మూడుసార్లు ఎమ్మెల్యేగా పరిపాలన కొనసాగించాడు. రాబోయే ఎన్నికలలో బిజెపి నుండి బరిలో ఉండబోతున్నాడు. ఎం సిపిఐయు పార్టీ నుండి పెద్దారపు రమేష్, జనసేన పార్టీ నుండి శివకోటి శాసనసభ ఎన్నికల్లో పోటీలో ఉండేటట్లు సమాచారం తెలుస్తుంది. ఏది ఏమైనా నియోజవర్గ ప్రజల నాడి చూసినట్లయితే టిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారి కొనసాగిస్తూ ప్రజలకు ఎన్నికలు సమీపిస్తా క్రమంలో సంక్షేమ పథకాల పేరుతో జీవోలను విడుదల చేశారు. జీవోలు విడుదల కాగానే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని ప్రజలు చర్చించుకొనుచున్నారు. సంక్షేమ పథకాల కోసం తెచ్చిన జీవోలు ప్రజలకు ఆశ చూపి ఆగమాగం చేశారని నియోజకవర్గ ప్రజలు అనుకొనుచున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు నర్సంపేటలో గెలిచింది లేదని, ప్రస్తుతం పోటీ చేస్తున్న దొంతి మాధవరెడ్డి గతంలో కాంగ్రెస్ నుండి టికెట్ రాకపోయేసరికి ఇండిపెండెంట్ గా పోటీ చేసి గెలుపొందారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నర్సంపేటలో కూడా కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం కష్టమేనని ప్రజలు చర్చించుకొనుచున్నారు. బిజెపి అభ్యర్థి రేవురి ప్రకాష్ రెడ్డి మూడుసార్లు టిడిపి నుండి ఎమ్మెల్యేగా కొనసాగినాడు. ప్రస్తుతం బిజెపి నుండి పోటీ చేస్తున్నాడని నియోజవర్గంలో అభ్యర్థి గెలుపొందాలంటే ప్రజలలో చైతన్యం తీసుకురావాలని ఓటర్లు అనుకొనుచున్నారు. ఏది ఏమైనా నర్సంపేటలో ప్రధాన మూడు పార్టీలలో విజయకేతనం ఎవరు ఎగరవేస్తారో ప్రజలు ఎవరికి పట్టంగట్టునో నియోజవర్గం ప్రజలలో ఆసక్తికరంగా చర్చలు జరుగుతున్నాయి.

## విశ్వకర్మ యోజన పథకం ఉచిత నమోదు



**నర్మెట్ట, అక్టోబర్ 10, మనం న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం ఉచిత నమోదు కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని చౌరస్తాలో మంగళవారం బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు ప్రారంభించాడు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నియోజకవర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా జనరల్ సెక్రెటరీ బూరుగు సురేష్ గౌడ్ మాట్లాడుతూ 18 బిసి కులాలలో వారి వారి కులవృత్తులను అభివృద్ధి చేసుకునే విధంగా కుటుంబంలో ఒకరికి వడ్డీ లేని మూడు లక్షల రుణం అందించడం జరుగుతుంది అని అన్నారు. తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డుతో వచ్చి వారి పేరును నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. సీనియర్ నాయకులు రాం దాస్, సంతోష్, ముదిరాజ్ మండల ఉపాధ్యక్షులు రాజు, జహంగీర్, కార్యదర్శిలు సిద్ధులు, గంగం ప్రభాకర్ రెడ్డి, బీజేవైఎం మండల శాఖ అధ్యక్షుడు, పోలురాజు ఉపాధ్యక్షుడు అవినాష్, గ్రామాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు, కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి



**వరంగల్ కల్చరల్, అక్టోబర్ 10, మనం న్యూస్ :** వర్ధన్నపేట మండలంలోని కడారి గూడెంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు మంగళవారం ఓటు హక్కును వినియోగించుకోవాలని కడారి గూడెం ప్రజలకు తెలియజేశారు. వర్ధన్నపేట టిఎస్ఎస్ కళాబృందం టీం లీడర్ గొలుసుల రంజిత్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆటపాట జరిగింది 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు తమ పేర్లను నమోదు చేసుకొని ఓటర్ కార్డును పొందవలసిందిగా వారు తెలిపారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు గొలుసుల రంజిత్, మోరే సంపత్ బరిగల వెంకటేశ్వర్లు, కుమార్, బరిగల బాబు, ఇజ్జగిరి గణేష్, కుమారస్వామి పాల్గొన్నారు.

## ముందస్తు అనుమతి లేకుండా ఫిర్యాదులు చేసేందుకు పోలీస్ కమిషనరేట్ కార్యాలయంకు రావద్దు

### -వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్



**వరంగల్, అక్టోబర్ 10, మనం న్యూస్ :** ఎన్నికల నిబంధనలు అమలవుతున్న వేళ ఇక పై ఎవరైనా ఫిర్యాదుదారులు తమ ఫిర్యాదులను పోలీస్ కమిషనర్ కు అందజేసేందుకు పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు రావద్దని, ఏవైనా అత్యవసరమైన ఫిర్యాదులు చేయాలనుకున్నవారు ముందుగా స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ, సర్కిల్ ఇన్స్పెక్టర్, ఏసిపి, డిసిపి స్థాయి అధికారులకు ముందుగా ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది. మీరు చేసిన ఫిర్యాదుపై అధికారుల నుండి సరైన స్పందన లేకున్నా న్యాయం జరగలేదని అనుకున్నప్పుడు లేదా పోలీస్ అధికారుల పనితీరుపై ఫిర్యాదులు అందజేయాలనుకున్న ఫిర్యాదుదారులు 8712685100 వాట్సాప్ నంబర్ సంక్షిప్త మెసేజెలు లేదా వాయిస్ మెసేజ్ లను చేయాల్సి వుంటుంది. ఇలా వచ్చిన మెసేజ్ లను పరిశీలించిన అనంతరం ఫిర్యాదు దారులు పోలీస్ కమిషనర్ ను ప్రత్యక్షంగా కలిసేందుకు సమయాన్ని కేటాయించ బడుతుంది. కేటాయించిన సమయంలో మాత్రమే ఫిర్యాదు దారులు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు రావాల్సి ఉంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన తెలియజేసారు.

## నూరు శాతం పన్నులు వసూలు చేయాలి

### -ఎంపీ ఓ అరవింద చౌదరి



**నర్మెట్ట, అక్టోబర్ 10, మనం న్యూస్ :** గ్రామపంచాయతీలు ఇంటి పన్నులు, లైసెన్సులు నూరు శాతం వసూలు చేసి గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు పడాలని ఎంపీ ఓ అరవింద్ చౌదరి అన్నారు. మండల కేంద్ర గ్రామపంచాయతీలో మంగళవారం రికార్డులను పరిశీలించిన ఆయన కార్యదర్శి కందకట్ల శ్రీధర్ కు పలు సూచనలు చేశారు. రికార్డులను సక్రమంగా నిర్వహించడంతోపాటు వారాంతపు సంత కిస్తులను గుత్తేదారుల నుండి డిసెంబర్ 5 లోగా వసూలు చేయాలని సూచించారు. వ్యాపార లైసెన్సుల కోసం వ్యాపారస్తులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్, చిర్ర వెంకటరెడ్డి ఉన్నారు.

## అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, సభలు, ర్యాలీలు చేస్తే కఠిన చర్యలు

### -ప్రజాశాంతికి జనజీవనానికి ఆటంకం కలిగించవద్దు
### -పర్మిషన్ లేకుండా ప్రజాశాంతికి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు
### డిసిపి సీతారాం



**జనగామ, అక్టోబర్ 10, మనం ప్రతినిధి:** వివిద ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు గాని ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోలు, ర్యాలీలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిసిపి వెస్ట్ జోన్ వరంగల్ సీతారాం ఒక ప్రకటన లో తెలిపారు. సామాన్యమైన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రజాశాంతికి, జనజీవనానికి ఆటంకం కలిగించరాదని, ప్రజలతో పాటు వాహనదారులను ఇబ్బందులకు గురిచేసే విధంగా చట్ట వ్యతిరేకంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఆకస్మికంగా ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోలు, సభలు, ర్యాలీలు నిర్వహించే వ్యక్తులపై చట్ట పరంగా కేసులను నమోదు చేసి తగు చర్యలు తీసుకోనబడుతాయని అన్నారు. ఏవైనా కార్యక్రమాలు నిర్వహించాలంటే ముందస్తుగా దరఖాస్తులు చేసుకొని సంబంధిత రెవెన్యూ పోలీసు అధికారుల నుండి అనుమతులు పొంది వారు తలపెట్టిన కార్యక్రమాలను నిర్వహించుకోవచ్చని అదేవిధంగా ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోలు, ర్యాలీలు, చేసే వారు ముందస్తుగా పర్మిషన్ తీసుకోవడమే కాకుండా తలపెట్టిన కార్యానికి సంబంధించి పూర్తి సమాచారాన్ని పొందు పరచవలసి ఉంటుందని అట్టి కార్యక్రమానికి సంబంధించి సౌండ్ సిస్టం (డిజే) లేదా బాణాసంచా కాల్చడానికి కూడా అనుమతులు తప్పనిసరి. అలా కాకుండా ఎవరైనా డీజే మ్యూజిక్, లౌడ్ స్పీకర్లు వాడినట్లయితే అవి ఏర్పాటుచేసిన సంబంధిత యాజమాన్యంపై కూడా కేసు నమోదు చేసి వాటిని సీజ్ చేయడం జరుగుతుంది. ఈ నిబంధనలను ఎవరు ఉల్లంఘించినా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసువారి విజ్ఞప్తిని అన్ని రాజకీయ పార్టీలు, ఇతర సంఘాలు పాటిస్తారని కోరుకుంటున్నాం అని తెలిపారు.

## ఎమ్మెల్యే అరూరి కి మద్దతుగా మున్నూరుకాపు సంఘం ఏకగ్రీవ తీర్మానం



**పర్వతగిరి, అక్టోబర్ 10, మనం న్యూస్:** మూడోసారి వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని పర్వతగిరి మండల మున్నూరుకాపు కుల సంఘం ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు పర్వతగిరి మండల మున్నూరుకాపు కుల సంఘం ఎమ్మెల్యే అరురికి పూర్తి మద్దతు ప్రకటిస్తూ పర్వతగిరి సర్పంచ్ చింతపట్ల మాలతీ సోమేశ్వర్ రావు, ఎంపిటిసి మాడుగుల రాజు ఆధ్వర్యంలో వారు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ని హన్మకొండ ప్రశాంత్ నగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, అన్ని వర్గాల ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మన ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని, ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుండి నేటి వరకు రాష్ట్రం లో చేపట్టిన అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలే ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు. పని చేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. తాను ఎమ్మెల్యే గా ఎన్నికైన నాటి నుండి వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్దే ప్రధాన లక్ష్యంగా అహర్నిశలు పాటుపడుతున్నాని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు పార్టీ కోసం పని చేసే కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నానని తెలిపారు. ప్రతీ రోజు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాలలో పలుపంచుకుంటూ వారికి అండగా నిలుస్తున్నానని తెలిపారు. తనను నమ్మి వచ్చిన ప్రతీ కార్యకర్తను కడుపులో పెట్టుకొని చూసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు డాక్టర్ ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి బైరు రాజు, ఉపాధ్యక్షులు బుక్క కుమారస్వామి, కోశాధికారి బక్కి రాజు, కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, గొల్లం రవి, బక్కి సంజీవ, బక్కిశ్రీనివాస్, పిట్టల రంజిత్, బక్కి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## అరూరికి అండగా ముస్లిం మైనారిటీ సోదరులు

### -అరూరి కి జై కొట్టి అండగా నిలిచిన పర్వతగిరి ముస్లిం మైనారిటీ సోదరులు



**పర్వతగిరి, అక్టోబర్ 10, మనం న్యూస్:** వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ కు సబ్బండ వర్గాల ప్రజలు జై కొడుతున్నారు. వారం రోజులుగా నియోజకవర్గంలో గల్లీగల్లీ తిరుగుతూ వందల కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు చేస్తున్న అరూరికి జనం అండగా నిలుస్తున్నారు. ముచ్చటగా మూడోసారి గెలిపించుకుంటామని తెలిపారు. చిన్నా, పెద్దా, ముసలీ, ముతకా అంతా అరూరి కారు కు జై కొడుతుండటంతో నియోజకవర్గంలో పండగ వాతావరణం నెలకొంది. తాజాగా పర్వతగిరి గ్రామానికి చెందిన ముస్లిం మైనారిటీ సోదరులు అరూరి గెలుపులో మేమూ భాగస్వామ్యం అవుతామని మా మద్దతు అరూరి రమేష్ కే నని ఏకగ్రీవ తీర్మానం చేసి ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిశారు. మూడో సారి కూడా తనకు మద్దతు తెలిపేందుకు వచ్చిన సోదరులందరికీ ఎమ్మెల్యే అరూరి రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. అభివృద్దే నా జెండా అందరినీ కలుపుకొని పోవడమే గులాబీ పార్టీ ఎజెండా అని ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్, పర్వతగిరి సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు, ఎంపిటిసి మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, శంశుద్దీన్, అంకుస్, యాకుబ్ పాల్గొన్నారు.

# కేసీఆర్‌ని గద్దెదించాలి యువత కాంగ్రెస్‌కి అండగా నిలవాలి

## -మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్



**చెన్నారావుపేట, అక్టోబర్ 10, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ మండల అద్యక్షులు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. బాపునగర్ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ అద్యక్షులు బాధవత్ బాస్కర్, అమీనాబాద్ సర్పంచ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, క్లస్టర్ బాద్యుడు సిద్దేన రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ అధినేత్రి సోనియా ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను ఇంటింటికి తిరుగుతూ ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్ మండల అద్యక్షులు భూక్య గోపాల్ నాయక్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను గడప గడపకి వెళ్లి వివరించారు. మహాలక్ష్మి పథకం మహిళలకు ప్రతి నెల 2,500, 500రూలకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసాగా 2 లక్షల రుణమాఫీ ప్రతి ఏటా రైతులకు కౌలు రైతులకు ఏకరానికి 15,000 రూ వ్యవసాయ కూలీలకు 12,000 రూ, వరి పంటకు 500 రూ బోనస్ గృహ జ్యోతి క్రింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం & 5 లక్షలు, ఉద్యమకారులకు 2,500 గజాల ఇళ్ల స్థలం, యువ వికాసం క్రింద విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ 4000 నెలవారి పింఛన్, 10 లక్షలు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా ,రైతులకు రెండు లక్షల రుణమాఫీ, నిరుద్యోగులకు ప్రతినెల 4 వేల నిరుద్యోగ భృతి కల్పిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఈ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ మాట ఇస్తే చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మద యాకయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, శంకరాంతండా గ్రామ సర్పంచ్ భద్రు నాయక్, మాజీ ఎంపీటీసీ బిళ్ళ ఇంద్రసేన రెడ్డి, మండల నాయకులు భూక్య మోహన్ నాయక్, యువజన కాంగ్రెస్ మండల అద్యక్షులు బండి హరీష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్, పత్తినాయక్ తండా గ్రామ కాంగ్రెస్ అద్యక్షులు రవినాయక్, హనుమ నాయక్, హంస బద్రయ్య, రాజేందర్, రాజా, బాలాజీ, కొర్ర లచ, బాలు, రవి, సాంక్రి, దేవేందర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

# జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

## -హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్



**కాజీపేట, అక్టోబర్ 10, మనం న్యూస్ :** నవంబర్ 2 నుండి 5 వరకు పాట్నాలో జరిగే భారతీయ కేత్ మజ్దూర్ యూనియన్(బికెఎంయు) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ పిలుపునిచ్చారు. కాజిపేట మండలంలోని రాంపూర్ గ్రామంలో కాజిపేట మండల కార్యదర్శి మునిగాల బిక్షపతి ఆధ్వర్యంలో మంగళవారం రాంపూర్ గ్రామంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద కరపత్రాలను ఆవిష్కరించిన సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దారిద్యరేఖకు దిగువ ఉండి తినడానికి సరియైన తిండి, ఉండడానికి సరైన గృహం, విద్య, వైద్యం కనీస అవసరాలకు నోచుకోకుండా అత్యంత దుర్భరంగా వ్యవసాయ కార్మికులు జీవిస్తున్నారు అని తెలిపారు. భూ సామ్య పెత్తందారి దోపిడీ వర్గాల విముక్తి కోసం శ్రమజీవులు సాగించిన పోరాటాల నుండి వ్యవసాయ కార్మిక సంఘం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. దేశంలో వెట్టి చాకిరి కట్టు బానిసత్వం భూ సమయ వర్గాల కూలీలపై దోపిడీని అరికట్టడంలో సమరశీల పోరాటాలు చేసిన ఘనత వ్యవసాయ కార్మిక సంఘం కు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బి కే ఎం ఎం రాష్ట్ర సమితి సభ్యులు మునగాల బిక్షపతి, కాజిపేట్ మండల సహాయ కార్యదర్శి మాలోతి శంకర్, రాంపూర్ గ్రామ శాఖ కార్యదర్శి మంద సుమన్, మునిగాల రజిత, ఇల్లందుల పద్మ, మాచర్ల స్వరూప, మారగోని వరలక్ష్మి, గడ్డం వనజ, చేపూరి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే అరూరి





**హసనపర్తి, అక్టోబర్ 10, మనం న్యూస్ :** హసనపర్తి మండలం కేంద్రం లోని దండుగుడం రాజ్ కుమార్ సతీమణి విజయ, కందుకూరి సాంబయ్య, పైడిపల్లి గ్రామానికి చెందిన జన్నులత, అర్వాపల్లి గ్రామానికి చెందిన ఇజ్జగిరి కనకమ్మ అనారోగ్యంతో మరణించగా వారి భౌతికకాయాలకు వరంగల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్ధిక సహాయం చేసి అనంతరం అంబాల గ్రామంలో బండారి సుమన్ తల్లి బండారి సమ్మక్క అనారోగ్యంతో మరణించగా చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక డివిజన్, మండల ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ అధికారులు



**వరంగల్ కల్చరల్, అక్టోబర్ 10, మనం న్యూస్:** నగరంలోని ప్రసిద్ధిగాంచిన భద్రకాళి అమ్మవారిని ప్రభుత్వ అధికారులు దర్శనం చేసుకున్నారు. మంగళవారం ఆలయానికి భారత ప్రభుత్వ మింట్ చీఫ్ జనరల్ మేనేజర్ విఎన్ఆర్ నాయుడు దంపతులు ఆంధ్రప్రదేశ్ సీఎంఓ సెక్రటరీ ముత్యాల రాజు, ఐఎఎస్ దంపతులు అమ్మవారిని దర్శించుకోవడానికి ఆలయానికి సందర్శించారు దర్శనానికి వచ్చిన అధికారులకు ఆలయ ఈవో శేషు భారతి స్వాగతం పలికారు. అధికారులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పూజ అనంతరం ఆలయ ఈవో శేషు భారతి ఆలయ మండపంలో మహా ఆశీర్వచనం జరిపి శేష వస్త్రములు బహుకరించి ప్రసాదము అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు విజయకుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ యువజన ఉపాధ్యక్షుడు

## -పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి



**పాలకుర్తి, అక్టోబర్ 10, మనం న్యూస్ :** ఎా ల క ు ర ి్త నియోజకవర్గం పెద్ద వంగర మండలం కాన్వాయ్ గూడెం కాంగ్రెస్ పార్టీ యువజన ఉపాధ్యక్షుడు కాసాని సాయి కుమార్ ఆ పార్టీ కి రాజీనామా చేసి, బిఅర్ఎస్ పార్టీ లో చేరారు. హైదరాబాద్ లోని మంత్రుల నివాసంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో ఆయన చేత గులాబీ కండువా కప్పుకుని బిఅర్ఎస్ లోకి చేరారు. ప్రస్తుత ఎన్నికల్లో నియోజకవర్గంలో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ, మండల బిఅర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గడప గడపకు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలు

## -సింగపురం ఇందిరా



**రఘునాథపల్లి, అక్టోబర్ 10, మనం న్యూస్ :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని రఘునాథ్ పల్లిమండల కేంద్రం పరిధిలోని మల్లంపల్లి, శివాజీ నగర్ శ్రీమన్నారాయణపురం, గ్రామంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘనపూర్ ఇంచార్జి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను గడపగడపకు చేరవేస్తూ గ్రామ ప్రజలకు మరియు మహిళలకు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి నరేందర్, కోళ్ల రవి గౌడ్, జనగామ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు రఘునాథపల్లి ఇంచార్జ్ లోకుంట్ల ప్రవీణ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లూరి పృద్వి, కాబట్టి భాస్కర్, రాజ్ కుమార్, రఘునాథపల్లి మండల మహిళా అధ్యక్షురాలు ఎంపీటీసీ ఉషా రవి, లావణ్య రెడ్డి, నారాయణపురం ఎంపీటీసీ తుడి విజయ సుదర్శన్, గ్రామ పార్టీ అధ్యక్షులు లోని సోమాజి, తాళ్లపల్లి మనోహర్, కిషన్, గల్లూరి బిక్షపతి, లోన రవి, కొలిపాక మల్లేష్, గౌరగళ్ళ బాలు, కొలిపాక మహేష్, శ్రీకాంత్ పలువురు వార్డు మెంబర్లు, మాజీ ఎంపీటీసీ లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు

# ఎల్ఐసి సంస్థ సహకారంతో బస్సు వితరణ





## కార్యక్రమంలో పాల్గొన్న ఈవి శ్రీనివాస్ రావు

**హన్మకొండ, అక్టోబర్ 10, మనం న్యూస్ :** సేవా కార్యక్రమాల్లో ఎల్ఐసి సంస్థ ఎప్పుడు ముందు ఉండి సహకారం అందిస్తుందని ఎల్ఐసి సౌత్ సెంట్రల్ జోనల్ మేనేజర్ ఎల్ కె శ్యామ్‌సుందర్ తెలిపారు. మంగళవారం బన్ను న్యూరో హెల్త్ రీహాబిలిటేషన్ ఇనిస్టిట్యూట్ కి ఎల్ఐసి 40 సీటర్ల స్కూల్ బస్సు ను సిఎస్సార్ ఫండ్స్ కింద అందజేసింది. ఈ మేరకు హన్మకొండ జులైవాడ (బంధం చెరువు) లో బన్ను బన్ను న్యూరో హెల్త్ రీహాబిలిటేషన్ ఇన్స్టిట్యూట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ ఎల్ఐసి సంస్థ నిబంధనలకు అనుకూలంగా ఏ సంస్థలకైనా సిఎస్సార్ కింద సహకారం అందించేందుకు తాము ఎప్పుడు ముందు ఉంటామన్నారు. ఇప్పటికే తమ సంస్థ సామజిక సేవా కార్యక్రమాల్లో చేస్తున్న సంస్థలకు తమ వంతు సహకారాన్ని అందించిందని సమాజానికి ఉపయోగపడే పనులు చేసేందుకు మరింత మంది ముందుకు రావాలని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బన్ను న్యూరో హెల్త్ రీహాబిలిటేషన్ ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపకులు డా చరణ్ జిత్ రెడ్డి, సంస్థ ప్రధాన కార్యదర్శి ఈవి శ్రీనివాస్ రావు, ప్రిన్సిపాల్ వీ కిరణ్ కుమారి, ప్రెసిడెంట్ వి చంద్రజిత్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, ఎల్ఐసి రీజినల్ మేనేజర్ ఉతుప్ జోసెఫ్, సీనియర్ డివిజనల్ మేనేజర్ యం సుబ్రహ్మణ్యం, బన్ను స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎన్ఆర్ అపార్ట్‌మెంట్ వాసులను కాపాడుకునే బాధ్యత నాది





## -ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్..

**వరంగల్ పోచమ్మమైదాన్, అక్టోబర్ 10, మనం న్యూస్ :** పోచమ్మమైదాన్ ఏఎన్ఆర్ అపార్ట్‌మెంట్ వాసులు రాబోయే ఎన్నికలలో వారి పూర్తి మద్దతు ఎమ్మెల్యే నరేందర్ కే అని తెలిపారు. వారు నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే నరేందర్ హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వరంగల్ తూర్పు లో ఇప్పటి వరకు చాలా అభివృద్ధి పనులు చేశాను, రానున్న రోజుల్లో కూడా ఇంకా అభివృద్ధి చేసి రానున్న రోజుల్లో పరిశ్రమలు తీసుకురావడానికి కృషి చేస్తాను, అంతే కాకుండా మీ అపార్ట్‌మెంట్ వాసులకు ఎలాంటి సమస్య వచ్చిన నాకు చెప్పండి మిమ్మల్ని కాపాడుకునే జిమ్మేదారి నాది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ బస్వారాజు కుమార్, ఇంచార్జి విజయ్ భాస్కర్, ఏనుమాముల మార్కెట్ మాజీ చైర్మన్ టి రమేష్ బాబు, మాజీ కార్పొరేటర్ యెలుగం సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు, అపార్ట్‌మెంట్ అధ్యక్షుడు రవి కుమార్, ఆనంద్ రావు, అపార్ట్మెంట్ వాసులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తనిఖీలు చేపట్టిన పోలీసులు



**వరంగల్ మట్టెవాడ, అక్టోబర్ 10, మనం న్యూస్ :** వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ఆదేశాల మేరకు మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో పోచమ్మమైదాన్ జంక్షన్ వద్ద వాహనాలను మట్టెవాడ సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ కుమార్, పోలీస్ సిబ్బంది తనిఖీలు చేపట్టారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## హనుమకొండలో నేడే గొప్ప ప్రారంభం

# సిఎంఆర్ షాపింగ్ మాల్

## ప్రారంభించనున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్

**హనుమకొండ, అక్టోబర్ 10, మనం న్యూస్ :** నేడు హనుమ కొండ నయింనగర్ లో సిఎంఆర్ షిపింగ్ మాల్ ప్రారంభం కానుంది. 40 సంవత్సరాలుగా సిఎంఆర్ షాపింగ్ మాల్ లో తాజా ఫ్యాషన్ దుస్తులు, ఆభరణాలు, గృహావసరాల కోసం విశాలమైన షోరూమ్ ను గ్రాండ్ గా ప్రారంభిస్తున్నామని యజమాన్యం తెలిపింది. తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభిస్తారని, ప్రముఖ సినీతార కుమారి రాశీఖన్నా చే జ్యోతి ప్రజ్వలన చేస్తారని, ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, మేయర్, కుడా చైర్మేన్, స్థానిక కార్పొరేటర్, భద్రకాళీ శేషు అయ్యగారు, రైస్ మిల్లర్స్ యజమాని ఎన్ రామ్మూర్తి పాల్గొననున్నారు.

## అందరం కలిసికట్టుగా ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం

**-ఎమ్మెల్యే నన్నపునేని**



**వరంగల్ శివనగర్, అక్టోబర్ 10, మనం న్యూస్ :** వరంగల్ శివనగర్ పెరుక పరపతి సంఘ నాయకులు 'ఓ' సిటీలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెరుక సంఘం నూతన కార్యవర్గం మంగళవారం తనని కలిసి వారి మద్దతు తనకి తెలపడం చాలా సంతోషంగా ఉందన్నారు. తనకు మద్దతుగా నిలిచిన పెరుక సంఘ సభ్యులకు జీవితకాలం ఋణపడి ఉంటానని అన్నివేళలా వారి ఆపతి, సంపతిలో తోడుగా ఉంటానని అందరం కలిసికట్టుగా ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. ఇలాగే తన వెంట ఉండి రాబోయే ఎన్నికల్లో తన గెలుపుకు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పెరుక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## తమ మద్ధతు మీకే




**వరంగల్ టౌన్, అక్టోబర్ 10, మనం న్యూస్ :** 22 వ డివిజన్ సూర్జీత్ నగర్ కాలనీ వాసులు రానున్న ఎన్నికలలో తమ పూర్తి మద్దతు ఏకగ్రీవంగా ఎమ్మెల్యే నరేందర్ కే అని తెలిపారు. వారు నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే నరేందర్ హాజరై వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బస్వారాజు కుమార్, డివిజన్ ఇంచార్జి మావురపు విజయ్ భాస్కర్ రెడ్డి, డివిజన్ ముఖ్య నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపు ల నిర్వాహకులకు కౌన్సిలింగ్

**-ఎస్ఐ విజయకుమార్**

రాయపర్తి, అక్టోబర్ 10, మనం న్యూస్ : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బెల్టుషాపుల నిర్వాహకులకు పోలీస్ స్టేషన్లో మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించి స్థానిక మండల తహశీల్దార్ ముందర బైండోవర్ చేయడం జరిగింది అని రాయపర్తి ఎస్ ఐ విజయ కుమార్ తెలిపారు. ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన కారణంగా తగు సూచనలు చేయడం జరిగింది.

## వాహనాల తనిఖీలలో మిల్స్ కాలనీ పోలీసులు



**వరంగల్ టౌన్, అక్టోబర్ 10, మనం న్యూస్ :** వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ వారి ఆదేశాల మేరకు మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో వరంగల్-ఖమ్మం ప్రధాన రహదారి ఇసుక లారీల అడ్డ వద్ద సిఐ సురేష్, ఎస్ఐ వెంకన్న, పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో కొనసాగుతున్న అవినీతి పోలీసుల సస్పెండ్‌ల పర్వం



**వరంగల్, అక్టోబర్ 10, మనం న్యూస్ :** గంజాయి అక్రమ రవాణా కు పాల్పడుతున్న గంజాయి స్మగ్లర్ల నుండి డబ్బులు వసూళ్ల కు పాల్పడినందుకు గాను కేయుసి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ కె. వాసు, ఇద్దరు హోంగార్డులు బి అనిల్, జి అనిల్ ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేసారు. వివరాల్లోకి వెళ్ళితే కొద్ది రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ నుండి అక్రమంగా నాలుగు కిలోల గంజాయిని కారులో రెండు వేరు, వేరు ప్రదేశాల్లో రహస్యంగా తరలిస్తుండగా కేయూసి పోలీస్ స్టేషన్ పరిధిలో బీట్ డ్యూటీ నిర్వహిస్తున్న సస్పెండ్ అయిన కానిస్టేబుల్, ఇద్దరు హోం గార్డులు వడ్డేపల్లి ప్రాంతంలో వాహన తనిఖీ సమయంలో గంజాయి స్మగ్లర్లు పట్టుపడటంతో స్మగ్లర్ల ను బెదిరించి వారి నుండి డబ్బులు వసూలు చేయడంతో పాటు వారి నుండి కొద్ది మొత్తం మాత్రమే గంజాయిని స్వాదీనం చేసుకొని పోలీసులు నిందితులను వదలివేశారు. ఇదే స్మగ్లర్లు తమ వద్ద పోలీసులకు చిక్కని గంజాయిని నర్సంపేటలో విక్రయస్తుండగా స్మగ్లర్లు నర్సంపేట పోలీసులకు చిక్కడంతో ఈ అవినీతి పోలీసుల వ్యవహారం వెలుగు చూసింది. అక్రమంగా గంజాయి రవాణా జరుగుతున్నట్లుగా అధికారులకు సమాచారాన్ని ఇవ్వకపోగా, స్మగ్లర్లను బెదిరించి వారి నుండి డబ్బులు వసూళ్లు చేసినట్లుగా పోలీస్ అధికారుల చేపట్టిన విచారణలో నిజనిర్ధారణ కావడంతో అవినీతికి పాల్పడిన కానిస్టేబుల్, ఇద్దరు హోంగార్డ్స్ ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## వికలాంగుడికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సాయం



**పాలకుర్తి, అక్టోబర్ 10, మనం న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన మానసిక వికలాంగుడు రహీమ్ రెహమాన్ ల ఆర్థిక పరిస్థితి బాగోలేక తిండికి కూడా లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు వారిని పరామర్శించి నెలకు సరిపడా బియ్యం, నిత్యావసరల సరుకులను ముచ్చింతల కిరణ్ సహకారంతో మంగళవారం అమ్మచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహకారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులకు, ఆర్థిక పరిస్థితి లేని పేదవారికి సహాయం అంది మానవత్వం చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జి హరీష్, ఇరుగు ఎల్లేష్, జీడి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా నలమాస రమేష్



**పాలకుర్తి, అక్టోబర్ 10, మనం న్యూస్ :** మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన నలమాస రమేష్ గౌడ్ ను గౌడ జన హక్కుల పోరాట సమితి( మోకుదెబ్బ) రాష్ట్ర కార్యదర్శిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్ మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. గత రెండు సంవత్సరాలుగా సంఘం పటిష్ఠత కోసం గౌడ హక్కుల కోసం రమేష్ పని చేశారని తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ జిల్లాలో మండలంలో గౌడ జన హక్కుల సమస్యల కోసం తన వంతు కృషితో సంక్షేమ అభివృద్ధి కోసం పాటుపడుతనని తెలిపారు. నియమకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

### ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో

# సజావుగా నిర్వహించుటకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు






**-వరంగల్ పోలీస్ కమీషనర్ ఏవి రంగనాథ్**

**వరంగల్, అక్టోబర్ 10, మనం న్యూస్ :** రాష్ట్ర శాసన సభ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన సందర్భంగా మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో సిపి రంగనాథ్, హనుమకొండ కలెక్టర్ సిక్త పట్నాయక్, వరంగల్ కలెక్టర్ పి ప్రావీణ్య జనగమ కలెక్టర్ శివలింగయ్య లతో కలసి సమావేశం నిర్వహించి సమర్ధవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ఎలక్షన్ షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సోమవారం నుండే అమలులోకి వచ్చిందని, డిసెంబర్ 5 వ తేదీ వరకు కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు, సమావేశాలు నిర్వహించరాదని, ముందస్తుగా లిఖిత పూర్వకంగా అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారుల నుండి అనుమతులు పొందాలని సూచించారు. ఇప్పటి నుండే ఎంసిఎంసి, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, సోషల్ మీడియా బృందాలు పనిచేస్తాయని వివరించారు. నవంబర్ 3 వ తేదీ నుండి ఎన్నికల వ్యయ పరిశీలకుల బృందాలు ఏర్పాటు అవుతాయని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించే వారిపై సంబంధిత చట్టాలను అనుసదించి కేసులు నమోదు చేస్తామని అన్నారు కోడ్ ఉల్లంఘన గురించి ప్రజలు నేరుగా 1950, 100 టోల్ ఫ్రీ నెంబర్లకు కు ఫిర్యాదు చేయవచ్చని, అలాగే ఈసారి కొత్తగా సీ-విజిల్ యాప్ ను కూడా ఎన్నికల సంఘం అందుబాటులో తెచ్చిందన్నారు. ఈ యాప్ ద్వారా కోడ్ ఉల్లంఘన అంశాలు లైవ్ ఫోటోలు, వీడియోలు తీసి ఈసీఐ దృష్టికి తేవచ్చని సూచించారు. సమస్యాత్మక కేంద్రాలలో పోలీసు బందోబస్త్ తో పాటు మైక్రో అబ్జర్వర్స్ పరిశీలిస్తారని తెలిపారు. జిల్లా పరిహద్దుల్లో చెక్క్ పోస్టులు ఫ్లైయింగ్ స్కాడ్ బృందాలు పనిచేస్తాయని తెలిపారు. జిల్లాలో సార్వతిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుటకు ముందస్తుగా సమావేశాలు నిర్వహించామని, నోడల్ అధికారులను, సర్వేలెన్స్, ఫ్లైయింగ్ స్కాడ్స్, సిబ్బందిని నియమించామని తెలిపారు. అధికారులకు కేటాయించిన విధులపై ఇప్పకే పలుధపాలు శిక్షణ, సమావేశాలు నిర్వహించామని అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించమని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మతం, కులం ,ప్రాంతం పై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం బెదిరింపులకు చేయడం తప్పుడు ప్రచారాలు చేయడం పై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల నిర్వహించే సమయంలో సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారాలు ఇతర ప్రాంతాలో జరిగిన వీడియోలు ప్రచారం చేయడం, పాత వీడియోలను ప్రచారం చేయడం, ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ప్రజలను అయోమయానికి గురిచేసే విధంగా అసత్యాలు వదంతులు ప్రచారం చేస్తే నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అక్రమ నగదు,లిక్కర్ సరఫరా జరక్కుండా కట్టురితమైన చర్యలు తీసుకోవాలి అని తెలిపారు.

సామాజిక మాధ్యమాలలో ఫేక్ న్యూస్ ప్రచారం చేయవద్దని, ఒక మతాన్ని గాని ఒక ప్రాంతాన్ని గాని ఒక వ్యక్తిని గాని కించపరిచే వ్యాఖ్యలు చేయవద్దని, ఇలాంటి ప్రచారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయి అని తెలిపారు. ఎన్నికల అధికారులు అప్రమత్తంగా ఉండి, సమన్వయముతో పని చేయాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరిగే ఎన్నికల సమర్థ నిర్వహణకు ప్రణాళిక బద్ధంగా అధికారులకు విధులు కేటాయించి వారికి తగు శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ, ట్రైని కలెక్టర్ శ్రద్ద శుక్ల, డిసిపి లు అబ్దుల్ బారి, రవీందర్, సీతారాం హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లా ల రెవిన్యూ, ఎక్సైజ్, పోలీస్, ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్ పి. ప్రావీణ్య






**-మీడియా సెంటర్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య**

**వరంగల్, అక్టోబర్ 10, మనం ప్రతినిధి :** జిల్లా కలెక్టరేట్‌లోని డిపిఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసీఎంసీ) ను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మంగళవారం ప్రారంభించారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఎప్పటికపుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి కమిటీ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనలకు వంటివి సకాలంలో ఆమోదం మంజూరు చేయాలని అన్నారు. వార్తాపత్రికలు, ఇ-పేపర్‌లు, టెలివిజన్ ఛానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా, మూవీ హౌస్‌లు, %ూమీ%లు మరియు ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసిఎంసి నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, ఆర్డీఓ వాసు చంద్ర, ఆదనవు పీఆర్ఓ ప్రేమలత, ఎలక్షన్ పర్యవేక్షకులు విశ్వనారాయణ, జగదీశ్వర్, ఎంసీఎంసి సభ్యులు మెందు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే మా ధ్యేయం

**-అవినీతి రహిత పాలనే ఫార్వర్డ్ బ్లాక్ లక్ష్యం**
**-ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి**




**మనం న్యూస్, కరీంనగర్ అక్టోబర్ 10:** బిజెపి టీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఓట్లు, సీట్ల రాజకీయాలు తప్ప అభివృద్ధి, సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేశాయని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజి రెడ్డి దుయ్యబట్టారు.మంగళవారం రోజున పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అవినీతి రహిత పాలనే ధ్యేయంగా నేతాజీ స్థాపించిన ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ లక్ష్యం అన్నారు. రాష్ట్రంలో119 స్థానాల్లో పోటీ చేయబోతున్నామని, మూడు పార్టీలకు గట్టి పోటీ ఇస్తామన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో మూడు పార్టీలకు అవకాశం ఇచ్చారని, నేతాజీ ఆశయా లతో ముందుకు వస్తున్న ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ కి ఒక్క అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు.అవినీతి రహిత పాలన అందించడమే కాదు...అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తామన్నరు. గెలిచిన మూడేళ్ళలో అభివృద్ధి చూపించక పోతే పదవులకు రాజీనామా చేయడానికైనా సిద్ధమేనన్నారు.డబ్బులు వెదజల్లే పార్టీ మాది కాదని, మా పార్టీ ఆశయాలను, లక్ష్యాలను ఆయువుగా చేసుకొని నడిపిస్తున్న పార్టీ కి ఒక్క ఛాన్స్ ఇచ్చి చూడాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.మాఅభ్యర్థులను...మేనిఫెస్టో లను నాలుగు రోజుల్లో ప్రకటిస్తామని స్పష్టం చేశారు.ప్రగతిశీల,అభ్యుదయ, మేధావులు, యువతి, యువకులు పాలక ప్రభుత్వాల దోపిడీని,కుటిల రాజకియా లను కూకటివేళ్లతో పెగిలించాలన్నారు. మాకెందుకులే అని యువత చూస్తూ పోతే భవిష్యత్ తరాలకు పెను ప్రమాదం జరుగుతుందన్నారు. 2018లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా మళ్లీ ప్రజల ముందుకు వస్తున్న బూర్జువా రాజకీయ పార్టీలను తరిమికొట్టాలని జోజిరెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి ఏమ్మెల్యే అభ్యర్థి ముత్యాల విజయ్ కుమార్, పెద్దేళ్లి శేఖర్, కరీంనగర్ జిల్లా నాయకులు పులిమాటి సంతోష్ కుమార్, శంకర్ కురవెల్లి టియుసిసి జిల్లా కన్వీనర్ , గొల్లపల్లి ప్రశాంత్ కుమార్ ఎఐవైఎల్ ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాం సాధిస్తేనే మన బతుకులు మారతాయి

**-బీఎస్పీని ఆదరించండి**
**-రామగుండం నియోజకవర్గ ఇన్చార్జ్ గోలి వాడ ప్రసన్నకుమార్**



**మనం న్యూస్, కమాన్ పూర్ అక్టోబర్ 10** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని గౌతమినగర్ లోని ఆర్.ఎఫ్.సీ.ఎల్ కర్మాగారం వద్ద మంగళవారం ఉదయం బీఎస్పీ పార్టీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఆధ్వర్యంలో బీఎస్పీ నాయకులు కార్మికులకు ఎందుకు ప్రవీణ్ కుమార్ తెలంగాణ రాష్ట్రానికి సీయం కావాలి? కరపత్రాలు పంపిణీ చేస్తూ, బహుజన రాజ్య స్థాపన ఆవశ్యకతను వారికి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికలతో వారి పరిస్థితులను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం గోలివాడ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ “ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు ఒక్కటే అని, బహుజనుల బతుకులు బాగుపడాలంటే డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ సీయం కావాలని, పిల్లల చదువులు ఉన్నత స్థాయిలో ఉండాలన్నా, నిరుద్యోగులకు అవినీతి లేకుండా ఉద్యోగ నోటిఫికేషన్ లు రావాలన్నా, బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకే ఓటు వేసి రామగుండం నియోజకవర్గంలో బీఎస్పీ పార్టీ అభ్యర్థి ని గెలిపించాలని, తద్వారా ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ సీయం అయ్యే అవకాశాలు మెరుగవుతాయని, అన్నారు. ఈ కార్యక్ర మంలో బీఎస్పీ అంతర్గాం మండల అధ్య క్షులు చిలుక రాంమూర్తి, నియోజకవర్గ నాయకులు గద్దల శ్రీనివాస్, జనగామ మల్లేష్, తోకల రమేష్, కాసర్ల పోషమల్లు, బషీర్, తిరుపతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


# అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా జిల్లా సరిహద్దులో 5 చెక్ పోస్ట్‌లు ఏర్పాటు

**-చెక్ పోస్ట్ ల వద్ద 24/7 పకడ్బందీగా తనిఖీలు**
**-చెక్ పోస్ట్ ల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి.**
**-ఎస్పీ అఖిల్ మహాజన్**



**మనం న్యూస్, ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 10 :** అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా జిల్లా సరిహద్దులో 05 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి మద్యం,డబ్బు ఇతర అక్రమ రవాణా అసాంఘిక కార్యకలా పాలు జరగకుండా పకడ్బందీగా చర్య లు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. మంగళ వారం సాయంత్రం గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దమ్మ స్టేజ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను తనిఖీ చేసి చెక్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ల వివరాలు.1. తంగాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధి - జిల్లెళ్ల చెక్ పోస్ట్.2. గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ పరిధి - పెద్దమ్మ చెక్ పోస్ట్.
3. ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి - బదనకల్ చెక్ పోస్ట్.4. వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి - ఫజుల్ నగర్ చెక్ పోస్ట్.5. బోయిన్పల్లి పోలీస్ స్టేషన్ పరిధి - నర్సింగాపూర్ చెక్ పోస్ట్.ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ...అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి మద్యం,డబ్బు సరఫరా కాకుండాజిల్లాలో పటిష్ట నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లాలో ఏర్పాటు చేసిన 05 చెక్ పోస్ట్ ల వద్ద జిల్లాలోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ మద్యం, డబ్బు రవాణా అడ్డుకట్ట వేయాలని చేయాలని అధికారులను,సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున తప్పనిసరిగా ప్రతి ఒక్కరు ఎన్నికల నిబందనలు పాటించాలని సూచించారు.తనిఖీల్లో సరైన ఆధారాలు లేకుండా 50 వేల కంటే ఎక్కువ అమౌంట్ తీసుకువెళ్లినట్లయితే సీజ్ చేయడం జరుగుతుందిని ఎస్పీ గారు తెలిపారు.అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు డబ్బులను తీసుకెళ్తున్న వారు సరైన పత్రాలతో డబ్బులు తీసుకెళ్లాలని సూచించారు.నగదుకు సంబంధించిన తగిన ఆధారాలు, ధ్రువపత్రాలను వెంటే ఉంచుకోవడం ఉత్తమమని అన్నారు.ఎన్నికల నియమావలిని అందరూ పాటిస్తూ వాహనాల తనిఖీలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఎస్పీ గారి వెంట ఎల్లారెడ్డిపేట్ సి.ఐ శశిధర్ రెడ్డి, ఎస్.ఐ మహేష్ సిబ్బంది ఉన్నారు.

## కమాన్ పూర్ ఇన్చార్జి ఎంపీడీవో గా శేషయ్య సూరి



**మనం న్యూస్, కమాన్ పూర్ అక్టోబర్ 10 :** కమాన్ పూర్ మండల ఇంచార్జ్ ఎంపిడివోగా ఎంపీవో శేషయ్య సూరి ని నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.ఎంపిడివో విజయ్ కుమార్ సెలవు పై వెళ్లడంతో శేషయ్య సూరిని ఎంపిడివో గా నియమించారు.ఈ మేరకు శేషయ్య సూరి బాధ్యతలు నిర్వహించారు. విజయ్ కుమార్ వచ్చేవరకు శేషయ్య సూరి ఇన్చార్జి ఎంపిడిఓ గా కొనసాగుతారు.

## రేణిగుంట చెక్ పోస్ట్‌ని పరిశీలించిన సీపీ



**మనం న్యూస్, తిమ్మాపూర్ అక్టోబర్ 10:** తిమ్మాపూర్ మండలంలోని రేణికుంట టోల్ ప్లాజా సమీపంలో చెక్ పోస్ట్ ను మంగళవారం కరీంనగర్ సీపీ సుబ్బా రాయుడు పరిశీలించారు. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ రావడంతో మనకొండూర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ ను ఎర్పాటు చేయగా ఎల్ ఎం.ఢీ ఎస్సై ప్రమోద్ రెడ్డి తో పాటు అక్కడున్న సిబ్బందికి తగిన సూచనలు చేశారు. తనిఖీల సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సిపి సూచించారు. ఎన్నికల నిబంధనల పాటించాలని తెలిపారు. డబ్బు, మద్యం, మత్తు పదార్థాలు, ఓటర్లను ప్రభావితం చేసే ఎలాంటివి తరలించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు.

## బీరు సీసాతో దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు

**మనం న్యూస్, ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 10 :** ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన లింగాల శ్రీనివాస్ ( 49 ) అను అతన్ని బీరు సీసాతో కొట్టి గాయపరిచిన అదే గ్రామానికి చెందిన పాత భూపతి పై కేసు నమోదు చేసి నట్టు ఎల్లారెడ్డిపేట ఎస్సై రామాకాంత్ తెలిపారు. నారాయణపూర్ గ్రామంలో గౌడ సంఘం వద్ద వాళ్ళ కులం మీటింగు జరుగుతుండగా మధ్యాహ్నం 1.30 సమయంలో అక్కడికి నారాయణపూర్ గ్రామానికి చెందిన పాత భూపతి అతను వచ్చి పాత విషయాలు మనసులో పెట్టుకొని అకారణంగా లింగాల శ్రీనివాస్ పై బీరు సీసాతో దాడి చేసి కొట్టగా తలపై రక్త గాయాలు కాగా అతను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్ఐ తెలిపారు.

## ఎన్నికల వ్యవహారాల కమిటీ సమావేశం

**మనం న్యూస్, కరీంనగర్ అక్టోబర్ 10 :** ఐదు రాష్ట్రాల ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటన వెలువడిన నేపథ్యంలో జిల్లా ఎన్నికల వ్యవహారాల కమిటీ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రాతినిధులతో కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన సమావే శానికి కలెక్టర్ గోపి హాజరు కాగా, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులైన డీసీసీ ఉపాధ్యక్షులు మడుపు మోహన్, ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్ హాజరు కావడం జరిగింది.సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ కరీంనగర్ జిల్లా పరిధిలోని కరీంనగర్ మానకొండూర్ చొప్పదండి హుజురాబాద్ నియోజకవర్గం ఓటర్ల సంఖ్య పురుషులు మహిళలు ట్రాన్స్ జెండాలు తో కలిపి పూర్తి ఓటర్ల సంఖ్యకు సంబంధించిన వివరాలను అందజేయడంతో పాటు అన్ని రాజకీయ పార్టీలు రెండు రోజులలో పోలింగ్ బూతు ఏజెంట్లను నియమించి అట్టి బి.ఎల్. ఏ ఫారాలను జిల్లా ఎన్నికల అధికారులకు అందజేయా లని కోరడం జరిగింది.ఈ సువిధ ఆప్ ద్వారా అభ్యర్థి నామినేషన్ దాఖలు చేయవచ్చు, ఎన్నికల ప్రచార కార్యక్రమాలకు సంబంధించి అనుమతి పొందవచ్చు, భారత ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం తెలంగాణా రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు అభ్యర్థుల మార్గదర్శకత్వం కోసం మాడల్ ప్రవర్తనా నియమావళి తక్షణం అమలు లోకి వచ్చిందని తెలిపినారు.